ప్రజాశక్తి

గురువారం 7 సెప్టెంబరు 2023

5

శ్రీకాకుళం

గిరిజన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు

ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటరు డాక్టర్ ప్రకాశరావు

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఈ నెలలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, హెల్త్ కేర్ ట్రస్టు ఆధ్వర్యాన నాలుగు ఉచిత మె వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటరు డాక్టర్ పొగిరి ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న పలాస మండలం ధనగోరా, 14న నందిగాం మండలం బాతుపు రం, 20న టెక్కలి మండలంలో భీంపురం 26న మందస మండలం చీపి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో అనుభవం ఉన్న వైద్యులు రోగులను పరీక్షిస్తారని, అవసమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని ఆయా ప్రాంత గిరిజనులు వినియోగించుకోవాలని సూచించారు.

బూర్జ మండలం అల్లెనలో ఇంజిన్‌తో వరి పంటకు నీరు పెడుతున్న రైతులు

పలాసలో కురుస్తున్న వర్షం

వరుణుడి చూపు ఒక వైపే

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఇక పుష్కలంగా వర్షాలు పడతాయని రైతులు ఆశించారు. వానలతో ఎండిన పొలాలు తడుస్తున్నాయని ఆశలు పెట్టుకున్నారు. ఇంజిన్లు పెట్టుకునే వ్యయ ప్రయాసలు తప్పుతాయని భావించారు. వరుణుడి చూపు ఒక వైపే అన్నట్లు వర్షాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. బుధవారం జిల్లాలో పలు మండలాల్లో భారీ నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. కొన్ని మండలాల్లో చినుకు చుక్క రాల్లేదు. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. ఇంజిన్లు పెట్టుకుని పంటను బతికించుకుంటున్నారు.

- కొన్ని ప్రాంతాల్లోనే వర్షం
- చినుకు చుక్కకు నోచని పలు మండలాలు
- ఇంజిన్లతో పంటలను కాపాడుకుంటున్న రైతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

అల్పపీడన ప్రభావంతో జిల్లాలో బుధవారం పలు చోట్ల ఒక మోస్తరు నుంచి తేలికపాటి జల్లులు కురిశాయి. జిల్లాలో సాయంత్రం ఎనిమిది గంటల సమయానికి సరుబుజ్జిలి మండలంలోని విజయరామపురంలో గరిష్టంగా 124.75 మి.మీ వర్షం కురిసింది. రాష్ట్రంలోనే అత్యధిక వర్షం పడిన రెండో ప్రాంతంగా నమోదయింది. మెళియాపుట్టిలో 95.25 మి.మీ వర్షపాతం నమోదయింది. పలాసలో 94.25 మి.మీ, బూర్జ మండలం కొల్లివలసలో 64 మి.మీ, మందస మండలం హరిపురంలో 70.5 మి.మీ, పాతపట్నంలో 59 మి.మీ, ఇచ్ఛాపురం మండలం అరకభద్రలో 30 మి.మీ వర్షం కురిసింది. సోంపేట మండలం కొర్లాంలో 24.5 మి.మీ, ఎచ్చెర్లలో 21.25 మి.మీ, ఆమదాలవలస మండలంలో 13.75 మి.మీ, ఎల్ఎన్‌పేటలో 10.25 మి.మీ వర్షం పడింది.

ఆ మండలాల్లో చినుకు చుక్క కరువు

జిల్లాలో పలు చోట్ల ఒక మోస్తరు నుంచి తేలికపాటి జల్లులు కురిసినా కొన్ని మండలాల్లో చినుకుచుక్కా రాల్లేదు. కొత్తూరు, నరసన్నపేట, పొందూరు, జి.సిగడాం, సారవకోట, పోలాకి, కవిటి తదితర మండలాల్లో సున్నా వర్షపాతం నమోదయింది.

ఒక మండలంలో ఒక ప్రాంతంలో మోస్తరు వర్షం పడినా మరో చోట సున్నా వర్షపాతం నమోదయింది. ఉదాహరణకు బూర్జ మండలం కొల్లివలసలో 64 మి.మీ వర్షం పడగా, బూర్జ మండలం కేంద్రంలో చినుకు చుక్క పడలేదు. కొన్ని మండలాల్లో నామమాత్రంగానే వర్షం పడింది. గార 0.5 మి.మీ, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళిలో చెరో 0.25మి.మీ వర్షపాతం నమోదయింది.

ఆ మండలాలు గట్టెక్కుతాయా?

ప్రస్తుతం జిల్లాలో పలుచోట్ల కురుస్తున్న వర్షాలు అత్యంత తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న మండలాలను ఎంతవరకు గట్టెక్కిస్తాయనేది వేచి చూడాల్సి ఉంది. జిల్లాలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో ఇప్పటికే కొన్నిచోట్ల జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పంటలు ఎండిపోవడంతో కవిటిలో పొలాలను పశువుల మేతకు వదిలేశారు. పంటలు జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న జాబితాలో కంచిలి మండలం మొదటి స్థానంలో ఉంది. ఖరీఫ్ ప్రారంభం నుంచి బుధవారం వరకు నమోదైన వర్షపాతంలో 46.6 శాతం లోటు కనిపిస్తోంది.

అదేవిధంగా ఇచ్ఛాపురంలో 45 శాతం, కవిటిలో 48 శాతం, సోంపేటలో 36 శాతం, నందిగాంలో 28.5 శాతం, సారవకోటలో 26.8 శాతం, టెక్కలిలో 18.5శాతం లోటు ఉంది. వరి పంట ఎండిపోతుండటంతో రైతులు ఇంజిన్ల సాయంతో నీటిని తోడి పంటలను బతికించుకుంటున్న పరిస్థితి నెలకొంది. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో అన్ని రకాల పంటలూ కలిపి 4 లక్షల 37 వేల 165 ఎకరాల సాగు లక్ష్యంగా నిర్దేశించుకోగా, 3,67,643 ఎకరాల్లో (84శాతం) పంటలు వేశారు. వరి పంటను 3,98,750 ఎకరాల్లో వేస్తారని అంచనా వేయగా, ఇప్పటివరకు 3,39,588 ఎకరాల్లో (85శాతం) సాగైంది. మరో నాలుగైదు రోజులు వర్షా లు పడితే వర్షాభావ పరిస్థితుల నుంచి గట్టెక్కొచ్చని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు.

ప్రతి బుధ ,శుక్రవారాల్లో

'జగనన్నకు చెబుదాం'

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో ప్రతి బుధ, శుక్రవారాల్లో నిర్దేశించిన మండల ప్రధాన కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ తెలిపారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ నెల 8న లావేరు, 13న టెక్కలి, 15న పలాస, 20న రణస్థలం, 22న పాతపట్నం, 27న ఇచ్ఛాపురం, 29న ఆమదాల వలస మండల కేంద్రాల్లో జెకెసి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా మండలాల్లో జెకెసిపై అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదులపై తక్షణ పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నారని వివరించారు. ప్రధానంగా కలెక్టర్ ఎస్‌పి, జెసి, ఆర్‌డిఒ, జెడ్‌పి సిఇఒ, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవన, డిఆర్‌డిఎ, గృహ నిర్మాణ, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు, డిఇఒ డిపిఒ, డిఎస్‌ఒ, వంశధార ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ పర్యవేక్షక ఇంజినీర్లు, సిపిఒ, బిసి సంక్షేమం, జిల్లా సహకార అధికారి, ఎపిడబ్ల్యుఆర్ఎస్ జిల్లా సమన్వయాధికారి, ఎల్‌డిఎం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, దేవాదాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మండలస్థాయి అధికారులు పాల్గొంటారని వివరించారు.

కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్‌పి సందడి

ఉట్టి కొడుతున్న ఎమ్‌పి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని కవిటి అగ్రహారంలో కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉట్టికొట్టి సందడి చేశారు. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఆయన యువకులతో కలిసి ఉట్టి కొట్టారు. ఆయన ఉట్టి కొడుతున్నప్పుడు స్థానికులు ఈలలతో కేరింతలు కొట్టారు. అంతకుముందు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన ఆయన వెయిట్ లిఫ్టింగ్, సంగిడి రాళ్ల పోటీ, ఉలవలు బస్తా పోటీలో విజేతలకు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ ప్రాంత ప్రజలకు ప్రాచీన కళల్లో ఎంతో నైపుణ్యత ఉందని, అందులో భాగంగానే నాటి కోడి రామ్మూర్తి వెయిట్ లిఫ్టింగ్‌నకు ఆద్యుడయ్యాడని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని యాదవ సంఘం ప్రముఖులకు సన్మానించారు. కార్యక్రమంలో నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గౌతు శిరీష, పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, పలాస మున్సిపల్ మాజీ చైర్మన్ వజ్జ బాబూరావు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి రోజే విషాదం

గుండెపోటుతో ఇఒపిఆర్‌డి వాసు మృతి

వాసు (ఫైల్)

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని బారువ మేజర్ పంచాయతీ ఇఒగా విధులు నిర్వహిస్తున్న తెంబ వాసుదేవరావు (58) మంగళవారం రాత్రి గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందారు. మంగళవారమే ఆయనకు ఇఒపిఆర్‌డిగా ఉద్యోగోన్నతి లభించింది. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం ఇఒపిఆర్‌డిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ.. ప్రభుత్వం ఉత్తర్వులు అందాయి. అయితే ఆయనకు అస్వస్థతగా ఉండడంతో కొర్లంలోని ఇంటి వద్దే ఉండిపోయారు అర్ధరాత్రి ఒక్కసారిగా వాంతులు ఎక్కువ కావడంతో ఆయన కుమారుడు సోంపేట ఆస్పత్రికి తరలించారు. అయితే ఆయన మార్గంమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భార్య రెండేళ్ల క్రితం మృతి చెందగా, ఇద్దరు కుమారులు గోప్‌చంద్, దీప్‌చంద్ ఉన్నారు. దీంతో కుటుంబంలోను, కార్యాలయంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

విడిఒగా విధుల్లో చేరి...

మందస మండలం మూలిపాడుకు చెందిన తెంబ వాసుదేవరావు విడిఒగా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. పంచాయతీ కార్యదర్శిగా కొర్లం, బ్రాహ్మణతర్ల, పలాసపురం తదితర గ్రామాల్లో విధులు నిర్వహించారు. అలాగే సోంపేట మేజర్ పంచాయతీలో ఇన్‌ఛార్జి ఇఒగా పనిచేశారు. ప్రస్తుతం బారువ పంచాయతీలో ఇఒగా విధులు నిర్వహించారు.

పలువురి సంతాపం

వాసుదేవరావు ఆకస్మిక మృతిపై జెడ్‌పిటిసి తడక యశోద, వైస్ ఎంపిపి జి.శ్రీనివాసరావు, ఎంపిడిఒ బెందాళం వెంకటరమణ, స్థానిక సర్పంచ్ రాముబుడ్డి గణపతి, బారువ సర్పంచ్ ఎర్ర రజిని, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆర్.అప్పారావు, బారువ పంచాయతీ, సచివాలయ సిబ్బంది తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

అక్రమాలను ప్రశ్నిస్తే కేసులా?

రైతులతో మాట్లాడుతున్న గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వంశధార నదిలో పెద్దఎత్తున ఇసుక అక్రమ తవ్వకాలు చేపడుతున్న అక్రమార్కులను ప్రశ్నిస్తే పోలీసులు కేసులు పెట్టి రైతులను వేధించడం తగదని, కేవలం అధికారి పార్టీ పెద్దల ఒత్తిళ్లకు తలవంచి రైతులపై కేసులు పెట్టారా అని టిడిపి నాయకులు గొండు శంకర్ ఆరోపించారు. శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద బాధిత రైతులు కుటుంబాలతో కలిసి బుధవారం నిరసన తెలిపారు. ఈ నిరసనకు గొండు శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురం నరిదిలోని రొనంకి ఇసుక ర్యాంపును అక్రమంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ తవ్వకాలను నిలుపుదల చేయాలని అడ్డుకునేందుకు వెళ్లిన యువతపై అక్రమ కేసులు బనాయించి స్టేషన్‌లో ఉంచడం తగదన్నారు. అక్రమ ఇసుక ర్యాంపును అడ్డుకునేందుకు వెళ్లిన 8 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అదే సమయంలో మహిళలు కూడా రోడ్డుపై బైఠాయించి అక్రమ ఇసుక లారీలను అడ్డుకున్నారని అన్నారు. ఇసుక ర్యాంపు వల్ల సమీప గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యథేచ్ఛగా సాగుతున్న ఇసుక తవ్వకాల వల్ల భారీ వర్షాల సమయంలో నదిలో నీటి ఉధృతికి సమీప గ్రామాల భూములు కోతకు గురవుతున్నాయన్నారు. దీనివల్ల రైతులు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగా అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో రైతులపై అక్రమ కేసులు పెడుతున్నారని, ఈ కేసులకు భయపడేది లేదని హెచ్చరించారు. బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టంచేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వైసిపి నాయకులకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా తీసుకుని తరలిస్తామంటే అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వారిలో సింగపురం ఎంపిటిసి పంగ సత్యనారాయణ, వైస్ సర్పంచ్ కుంచాల ఆదినారాయణ, అధిక సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రకాశరావు

ప్రకాశరావు

ప్రజాశక్తి- టెక్కలి

విద్యాశాఖలో విశిష్టమైన సేవలు అందించినందుకు టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తోన్న కోట ప్రకాశరావుకు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా గుర్తించి ప్రభుత్వం సత్కారం అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఏడుగురు ప్రిన్సిపాళ్లల్లో అందులో కోటప్రకాశరావు ఉండడం గమనార్హం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా మంగళవారం అవార్డు అందించింది. ఈ ఏడాది జూన్ నెలలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా అవార్డు తీసుకున్న ప్రకాశరావు... ఇప్పుడు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికకావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశరావు ఎంఎ ఎకనామిక్స్ అనంతరం బిఇడి, బిఎల్ఐఎస్‌సి చదివారు. ఇంటర్నేషనల్ ట్రేడ్‌కు సంబంధించి ఇండియన్ ఇంటిగ్రేటెడ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్ పోర్ట్స్ (1951-1992) అనే టాపిక్ మీద థీసిస్ సబ్మిట్ చేసి ఎంఫిల్ పూర్తి చేశారు. అనంతరం ఎకనామిక్స్ అధ్యాపకునిగా 1996 నవంబరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల నౌపడలో ప్రస్థానం ప్రారంభించారు. ప్రస్తుతం జిల్లా అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నుంచీ తన విలక్షణశైలితో ఇంటర్మీడియేట్ విద్యలో తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కరోనా కష్టకాలంలో సైతం వీడియో క్లాసులు, ప్రత్యేక తరగతుల నిర్వహణ వంటి కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర అధికారులతో శభాష్ అనిపించుకున్నారు.

పలాసలో సమస్యల కొలువు

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కిడ్నీ ఆస్పత్రి, పరిశోధన కేంద్రం

రాష్ట్రంలో పలాస నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. పలాస అనగానే జీడి పప్పుకు ప్రసిద్ధి. నియోజకవర్గ కేంద్రంలోని మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సారథ్యం వహిస్తున్న అడ్డాలో సమస్యలు కొలువుదీరి ఉన్నాయి. ఆర్భాటంగా శంకుస్థాపనలు చేయడమే తప్ప పనులు జరగడంలేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

- ప్రారంభం కాని రూ.వంద కోట్ల నీటి సరఫరా పనులు
- అసంపూర్తిగా రైల్వే వంతెన నిర్మాణం
- ప్రారంభానికి ఊరిస్తున్న కిడ్నీ ఆస్పత్రి భవనం

ప్రజాశక్తి- పలాస

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో కిడ్నీ వ్యాధితో వందల సంఖ్యలో రోగులు బాధపడుతున్నారు. ప్రతి నెలలో ఇద్దరు, ముగ్గురు చొప్పున మృత్యువాత పడుతున్నారు. అందులో ఎక్కువగా ముప్పై నుంచి నలభై ఏళ్ల వయసు కలిగిన యువకులే ఉండడంతో ఉద్దాన ప్రాంతంలోని గ్రామాల్లో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ సమస్య తీవ్రంగా ఉందని ముఖ్యమంత్రి జగన్ అధికారం చేపట్టిన వెంటనే రూ.50 కోట్ల వ్యయంతో 200 పడకల ఆస్పత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రం నిర్మాణాలకు పలాసలో శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం నత్తనడకన పనులు జరిగినా ప్రస్తుతం ప్రారంభ దశకు చేరుకుంది. అయితే భవన నిర్మాణం పూర్తి కావస్తున్నా గోడలకు పుట్టి, విద్యుత్ లైన్లు, ఫ్లోరింగ్, లిఫ్ట్ పనులు జరుగుతున్నాయి. ఇంకా కిడ్నీ పరిశోధన చేసేందుకు సంబంధించిన పరికరాలు, యంత్రాలు పూర్తిస్థాయిలో రాలేదు. ఆస్పత్రికి సంబంధించి బెడ్‌లు, ల్యాబ్ సిద్ధం కాలేదు. ఆస్పత్రికి విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు పూర్తి కాలేదని ఒక వైపు అధికారులు చెబుతున్నారు. మరోవైపు పూర్తి స్థాయిలో ఉద్యోగ నియామకాలు జరగలేదు. జరిగిన కొంత ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ఎంత మందిని భర్తీ చేశారో ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉండగా మంత్రి సీదిరి అప్పలరాజు కిడ్నీ ఆస్పత్రి, పరిశోధన కేంద్రాన్ని సిఎం చేతుల మీదుగా జులై ప్రారంభం చేస్తామని చెప్పారు. తర్వాత ఆగస్టు మూడో వారంలో ప్రారంభమని ప్రతి సమావేశాల్లోనూ ప్రకటించారు. అదిగో ప్రారంభం... ఇదిగో ప్రారంభం అంటూ ఊరిస్తున్నారే తప్ప ప్రారంభానికి నోచుకోలేదు. మరి ఎప్పుడు ప్రారంభిస్తారో వారికే ఎరుక.

శంకుస్థాపనతో సరి...

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వేసవితో పాటు మిగిలిన సమయాల్లో తాగునీటి కోసం పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి సమస్య ఎంత ఉందంటే మున్సిపల్ కార్యాలయం వద్ద రాజాం కాలనీ, బత్తుల వీధి మహిళలు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారంటే తాగునీటి సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని రూ.వంద కోట్ల వ్యయంతో మున్సిపాలిటీలో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని గతేడాది డిసెంబరులో ఆర్భాటంగా మంత్రి శంకుస్థాపన చేశారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేసి తాగునీరు అందిస్తామని చెప్పారు. కానీ, శంకుస్థాపన చేసి సుమారు ఎనిమిది నెలలు కావస్తున్నా పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇదిలా ఉండగా పట్టణానికి తాగునీరు అందించేందుకు రేగులపాడు ఆఫ్‌షోర్ రిజర్వాయరు రూ.700 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు నుంచి నీరు సరఫరా చేయాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కానీ, ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి అనుమతులు రాలేదని అధికారులు చెబుతుండడం గమనార్హం. అయితే పలాస, ఆముదాలవలస, ఇచ్ఛాపురం మున్సిపాలిటీలకు నీటి సరఫరా పనులు చేసేందుకు ఒక్కరే కాంట్రాక్టరు కావడంతో వీధుల్లో వేసేందుకు 110 ఎంఎం, రేగులపాడు ఆఫ్‌షోర్, ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు నుంచి గానీ నీటిని మున్సిపాలిటీకు తీసుకువచ్చేందుకు 3.15 ఎంఎం పైపులు సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ అనుమతులు లేని పథకానికి శంకుస్థాపన చేయడం, త్వరలో పనులు పూర్తి చేసి నీరు అందిస్తామని ప్రజా ప్రతినిధులు చెబుతున్న మాటలకు, అధికారులు చెబుతున్నా మాటలకు పొంతన లేకుండా పోయింది. దీనిపై మున్సిపాలిటీ ప్రజలకు ఆశ్చర్యం గురిచేస్తుంది. ఇదే విషయంపై ప్రజా ఆరోగ్య శాఖ ఎఇ సుధాకర్‌ను వివరణ కోరగా, రేగులపాడు ఆఫ్‌షోర్, మరోవైపు రూ.700 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు నుంచి మున్సిపాలిటీకి తాగునీరు తరలించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. అయితే ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో కేటి రోడ్డులో సుమారు 700 మీటర్లు తాగునీరు సరఫరా కోసం పైపులైన్లు వేశామని అన్నారు.

అసంపూర్తిగా వదిలేసిన రైల్వే వంతెన

రైల్వే ఫ్లైఓవర్ పూర్తయ్యేనా?

కాశీబుగ్గ రైల్వే గేటు నిరంతరం వేయడంతో ప్రయాణికులు, వాహన చోదకులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అప్పటి ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్య దొర బెండి గేటు, కాశీబుగ్గ రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అయితే బెండిగేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి వినియోగంలోకి వచ్చినా... కాశీబుగ్గ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. సుమారు పన్నెండు ఏళ్లు కావస్తున్నా కేవలం ముప్పై శాతం పనులు జరగడం విశేషం. వంతెన నిర్మాణానికి రూ.18 కోట్లు, వంతెన నిర్మాణంలో స్థలం కోల్పోయిన బాధితులకు రూ.4 కోట్లు మంజూరు చేశారు. అయితే వైసిపి ప్రభుత్వం హయాంలో నిర్వాసితులు 128 ఉండగా, వివిధ కారణాల వల్ల 12 మందికి విడిచి పెట్టి మిగిలిన వారికి నష్ట పరిహారం చెల్లించారు. టిడిపి ప్రభుత్వం రైల్వే వంతెన పనులను విస్మరించిందని, తాము పూర్తి చేస్తామని మంత్రి 2021 జూన్ నెలలో రెండోసారి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రతి సమావేశంలోనూ రైల్వే వంతెన పనులు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని మంత్రి చెబుతున్నా... ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా తయారైంది వంతెన నిర్మాణ పనులు. వంతెన నిర్మాణాలకు రూ.18 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపడుతుండగా, ఇప్పటి వరకు రూ.6 కోట్లు పనులు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. చేసిన పనికి సకాలంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో నత్తనడక పనులు జరుగుతున్నాయనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం హయాంలో రైల్వే వంతెన పనులు పూర్తి అవుతాయనే నమ్మకం ప్రజల్లో కలగడంలేదు. ప్రభుత్వాలు మారినా వంతెన పనులు పూర్తి కాకపోవడంతో నిత్యం గంటల తరబడి రైల్వే గేటు వద్ద పడిగాపులు కాస్తున్నామని ప్రయాణికులు, వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ పలాస నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పాలకులు చెబుతున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఆర్‌అండ్‌బి ఎఇ విక్రంను వివరణ కోరగా, ఇప్పటి వరకు ముప్పై శాతం పనులు జరిగాయని చెప్పారు. రూ.6 కోట్లు పనులు జరిగితే ఇప్పటి వరకు రూ.48 లక్షలు బిల్లు కాంట్రాక్టరుకు చెల్లించాం. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, త్వరలో పనులపై ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు.

రెండోసారి వంతెన నిర్మాణానికి మంత్రి వేసిన శిలాఫలకం

నిరసన తెలుపుతున్న జీడి కార్మికులు

జీడి కార్మికులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - పలాస

పలాస సాయి బాలాజీ జీడి పరిశ్రమ కార్మికులపై మోపిన అభియోగాలు నిరాధారమైనవని, ఆ పేరుతో జీడి పరిశ్రమలను మూత వేసి జీడి కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, జిల్లా లేబర్ అధికారులు జోక్యం చేసుకుని జీడి కార్మికులకు న్యాయం చేయాలని కాష్యూ లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి ఉసందరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద లేబర్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం నిరసన తెలిపారు. తక్షణమే జీడి పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి పనులు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుజువు లేని ఆరోపణలు మోపి జీడి యాజమాన్యం కార్మికులకు ఇబ్బందికి గురిచేయడం తగదన్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే రిలే నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జోగి నాగేశ్వరరావు, ఆ పరిశ్రమ కార్మికులు లండ రమణ, కె. కోదండరావు, యూత్ లీడర్లు బొంపల్లి సునీల్ వర్మ, పల్లిశెట్టి ఆటో యూనియన్ నాయకులు కిర్రి బాబూరావు, మోహనరావు, బైరాగి తదితరులు పాల్గొన్నారు.

యువగళంపై దాడి అమానుషం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

ప్రజాశక్తి - పలాస

గౌతు శిరీష

విజయవంతంగా సాగుతున్న యువగళం పాదయాత్రను జీర్ణించు కోలేక వైసిపి దాడులకు పాల్పడుతోందని, యువగళం ప్రారంభం నాటి నుంచి ఇప్పటి వరకు వైసిపి నాయకులు దాడులు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష వైసిపి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస టిడిపి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసిపి నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రను ఆపగలరా అని ప్రశ్నించారు. వైసిపి రౌడీ దాడిలో మీ పోలీసులు గాయపడుతున్నారని, ఆ విషయాన్ని ఎందుకు తెలుసుకోలేకపోతున్నారని అన్నారు.

నేత్రదానంపై అవగాహన

టెక్కలి : నేత్ర దానంపై అవగాహన పెంచాలని జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.సూర్యారావు పిలుపునిచ్చారు. 38వ జాతీయ నేత్రదాన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం టెక్కలి ప్రజా చైతన్య కళా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళా సమితి నిర్వాహకులు నేత్రదానంపై అవగాహన కల్పించే రూపకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళా సమితి నిర్వాహకులు చిలుకు కష్టారావు, మూల తాతయ్య, దూసి ఆంధ్ర స్టాలిన్, మల్లారెడ్డి పద్మనాభం, బమ్మిడి కష్టారావు తదితరులు పాల్గొన్నారు.

జీవామృతం తయారీ

ఆమదాలవలస : మండలంలోని చేపేనపేటలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో బుధవారం జీవామృతాన్ని తయారు చేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఎల్.ఇ.టు డిజిటలేగా పనిచేస్తున్న సురేష్ కాంపాక్ట్ బ్లాక్ పరిధిలో ఇద్దరు రైతులతో జీవామృతాన్ని తయారు చేయించినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో జీవామృతం పంటలకు వినియోగించడం అవసరమని అన్నారు. అందువల్ల గ్రామంలో ప్రతి రైతూ చేత జీవామృతాన్ని పొలం వద్ద తయారు చేయిస్తున్నామని అన్నా రు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో జీవామృతం తయారీలో రైతులను ప్రోత్సహిస్తున్నారన్నారు.తిరుపతి లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ పాల్గొన్నారు.

117 జిఒతో విద్యారంగ విధ్వంసం

ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల పునర్విభజన పేరుతో ఇచ్చిన 117 జిఒ ఉత్తర్వుల వల్ల విద్యారంగాన్ని విధ్వంసానికి గురవుతోందని, నూతన విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను నాశనం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయిశ్రీనివాస్ ధ్వజమెత్తారు. నగరంలోని క్రాంతి భవన్‌లో ఎస్‌టియు జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒకప్పుడు నాడు-నేడు పేరుతో పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పేరుతో సిఎం జగన్ ప్రభుత్వం వ్యాపారం చేసుకుంటున్నారని విమర్శించారు. పాఠశాల మౌలిక వసతులు సమకూర్చడం ద్వారా విద్యా ప్రమాణాలు పెరగవని వ్యాఖ్యానించారు. పాఠశాలల సంఖ్యను 117 ఉత్తర్వుల ద్వారా తగ్గించి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తోందన్నారు. 2025 నాటికి రాష్ట్రంలో 42 వేలను 15 వేల పాఠశాలలకు కుదించాలని లక్ష్యంతో పనిచేస్తోందని ఆరోపించారు. గతేడాది అక్టోబరులో ప్రారంభించిన పాఠశాలలు, ఉపాధ్యాయ పోస్టుల పునర్వ్యవస్థీకరణ నేటికీ కొనసాగుతుందన్నారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో 40 శాతం మంది ఉపాధ్యాయులు మానసిక సంఘర్షణలో ఉన్నారన్నారు. ఏ పాఠశాలలో బోధించాలో తెలియని త్రిశంకు స్వర్గంలో కొట్టిమిట్టాడుతున్నారని అన్నారు. దీనివల్ల బోధనా అభ్యసన ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. విద్యారంగ విధానాలు పాఠశాల విద్యారంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీ కౌన్సెలింగ్ విధానాన్ని వదిలి సిఫార్సులకు ప్రాధాన్యత నిస్తున్నారని, ఈ ప్రక్రియ పూర్తయి నాలుగు నెలలు దాటినా 32 వేల మంది ఉపాధ్యాయులకు నాలుగు నెలలుగా జీతాలు అందలేదని పేర్కొన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గురుపూజోత్సవం జరిపే నైతిక హక్కు లేదని అన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానం పునరుద్ధరించడం తప్ప మరే ప్రత్యామ్నాయానికి అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. పిఆర్‌సి కమిటీకి విధి విధానాలు ఖరారు చేయలేదని, ఆ కమిటీకి విశ్వసనీయత లేదని అన్నారు. బకాయిపడిన పిఆర్‌సి ఎరియర్స్, డిఎలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భృతి 45 శాతం ప్రకటించాలన్నారు. సమావేశంలో అదనపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేడాడ ప్రభాకరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పడాల తమ్మినాయుడు, ఎస్.వి.రమణమూర్తి జిల్లా నాయకులు బి.రమణ, ఇందిర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాయిశ్రీనివాస్

జానపదంలో సిక్కోలు యువగళం

పలు పోటీల్లో సత్తా చాటిన మనోజ్

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

మండలంలోని నగరంపల్లికి చెందిన పలాస మనోజ్ కుమార్ కళా రంగంలో సత్తా చాటుతున్నారు. వృత్తిరీత్యా పలాసలోని శ్రీచైతన్య కళాశాలలో ఫ్యాకల్టీగా చేస్తున్నారు. చిన్నప్పటి నుంచి జానపదంపై మక్కువతో ఊర్లో భజనలు, ఇతర భజన పోటీల్లో పాల్గొంటూ తన ప్రస్థానం ప్రారంభించారు. డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల కాలంలో ఓ న్యూస్ ఛానల్ ప్రారంభించిన ఉత్తరాంధ్ర దమ్మున్న జానపదంలో ఎంతోమంది ప్రముఖ కళాకారులతో కలిసి తన తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. 'సిత్తరాల సిరపడు' పాటతో సినీమాకి పరిచయమెన జానపద కళాకారుడు బాడ సూరన్న, వరంగల్ శ్రీనన్న, స్టేట్ కల్చరల్ చైర్‌పర్సన్ వంగపండు ఉష, సినీ ఇండస్ట్రీలో మెచ్చుకోదగ్గ దర్శకుడు సత్యానందలచే ప్రశంసలు పొందారు. బాడ సురన్న, మోహన్, మనోజ్ ఇందులో టీం లీడర్లుగా వ్యవహరించారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న మనోజ్ కుమార్

జానపద గాయకుడు రేలా రేలా రఘు, జానకిరామ్, గౌరీశ్వర్, రామారావు, వెంకటరమణ మాస్టర్ తదితర టీంలతో కలిసి పనిచేశారు. జానపద పుట్టుపూర్వోత్తరాలను శోధించే బద్రి కూర్మారావు, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షుడు కుమార్‌నాయక్, సిక్కోలు జానపద కళాక్షేత్రం ఫౌండర్ దేవరాజ్ ఎంతోమందితో కలిసి తన గళాన్ని వినిపించారు. ఇటీవల కాలంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, పశుసంవర్ధశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఎంపీరామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

ఇచ్ఛాపురం : మండలంలోని ముచ్చుంద్ర గ్రామ పంచాయతీ పరిధిలోని బేనుగానిపేటలో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చెయ్యాలని గ్రామస్తులు విద్యుత్తు శాఖ ఎఇ గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. గత కొద్ది రోజులుగా తమ గ్రామంలో విద్యుత్తు అంతరాయంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్తు సర్వీస్‌లు అధికం కావడంతో లోడు పెరిగి తరుచూ విద్యుత్తు లేకుండా పోతోంది. గ్రామానికి అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దుర్యోధన రెడ్డి, చంద్ర శేఖర్, రామయ్య, ధర్మరాజు తది తరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

'24 గంటల్లో సాగు నీరందిస్తాం'

అధికారులతో మాట్లాడుతున్న బైరాగినాయుడు

ప్రజాశక్తి - పోలాకి

మండలంలోని కుసుంపోలవలస, రాళ్లపాడు, ఈదులవలస గ్రామాలలోని శివారు భూములకు వంశధార కాలువల ద్వారా సాగునీరందడంలో తలెత్తే ఇబ్బందులను 24 గంటలలో పరిష్కరిస్తామని నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో తలెత్తుతున్న సాగునీటి ఇబ్బందులున్నాయని, దీంతో పంట పొలాలకు నీరు రాక ఇక్కట్లకు గురవుతున్నామని కృష్ణదాస్ దృష్టికి స్థానిక రైతులు తీసుకువచ్చారు. దీంతో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కణితి కృష్ణ మరో పది మందితో కూడిన బందాన్ని పరిశీలన కోసం పోలాకి మండలానికి పంపించారు. వారంతా ఆ ప్రాంతాలకు వెళ్లి అక్కడి రైతులతో మాట్లాడి... నీరు తక్కువగా రావడానికి గల కారణాలను స్థానిక వంశధార అధికారులను అడిగి తెలుసుకొని ఫోన్ ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో ఆయన వంశధార సూపరింటెండెంట్ ఇంజనీర్ డోల తిరుమలరావుతో ఫోన్లో మాట్లాడి పలు అంశాలను ప్రస్తావించారు. తాజా పనుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాలువలో జంగిల్ క్లియరెన్సు, గుర్రపుడెక్క, పూడికతీతవేత లాంటి పనులు చివరి దశలో ఉన్నాయని ఎస్ఈ వివరించారు. ఆయా గ్రామాల ఆయకట్టుకు పూర్తి స్థాయి నీటిని విడిచిపెడుతున్నప్పటికీ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో టెయిలెండ్‌లకు నీరందడం లేదని పేర్కొన్నారు. స్లూయిజ్‌లను మూసి ఉంచి 24 గంటల్లోగా నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. గడిచిన ప్రభుత్వం నీరు చెట్టు పేరుతో రూ.700 కోట్లు ఖర్చు పెట్టి ఒక్కటి కూడా పనికొచ్చే పనిచేయలేదని, దాని పాపమే ఇప్పుడు రైతులు అనుభవిస్తున్నారని కృష్ణదాస్ పేర్కొన్నారు. వంశధార కాలువ ద్వారా 20 గ్రామాలకు సాగునీరందుతోందని, చివరి మూడు, నాలుగు గ్రామాలకు ఉన్న సమస్యను 24 గంటల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అధ్యయన బందంలో మండల బిసి సెల్ అధ్యక్షులు చింతాడ ఉమ, జెసిఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినిధరావు, రావాడ అప్పన్నరాజు, స్థానిక వంశధార అధికారులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి - పొందూరు

రాంబాబు (ఫైల్)

మండలంలోని దల్లిపేటలో విద్యుదాఘాతంతో మంగళవారం రాత్రి దల్లి రాంబాబు(33) మృతి చెందారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి భోజనం చేసిన తరువాత రాంబాబు ఇంట్లో ఉన్న టేబుల్ ఫ్యాన్ ముందర పడుకున్నాడు. గాఢ నిద్రలో ఫ్యాన్‌కు తాకడంతో అది ఆయనపై పడింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురికావడంతో కేకలు వేశారు. వెంటనే భార్య జ్యోతి ఫ్యాన్ స్విచ్ ఆఫ్ చేసింది. అప్పటికే షాక్ గురై అక్కడికక్కడే రాంబాబు మృత్యువాత పడ్డాడు. ఈ విషయం వెంటనే బంధువులతో సహాయంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి ని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. మృతుడు శ్రీకాకుళంలోని ఓ భోజనం హోటల్‌లో పనిచేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కానిస్టేబుళ్లకు గాయాలు

విద్యుదాఘాతంతో మృతి చెందిన రాంబాబును అంబులెన్స్‌లో శ్రీకాకుళం ఆస్పత్రికి తరలిస్తున్న వాహనం వెనుక వెళ్తున్న కానిస్టేబుళ్లను ఎదురుగా వచ్చిన పేపర్ వ్యాన్ ఢీకొంది. దీంతో హెడ్‌కానిస్టేబుల్ బి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ రౌతు నాగేశ్వరరావులకు గాయాలయ్యాయి. ఇరువురిని శ్రీకాకుళం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి

అప్పలస్వామి (ఫైల్)

పలాస : మండలంలోని గొల్ల మాకన్నపల్లి గ్రామానికి చెందిన రాపాక చిన్న అప్పలస్వామి (45) పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేసుకుంటూ బుధవారం మతి చెందారు. ఈయన గత ఐదేళ్లుగా డయాలసిస్ చేసుకుంటున్నారు. ఆయన భార్య కేదారమ్మ గత నాలుగేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. మతుడికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు.

రేపు 'జగనన్నకు చెబుదాం'

లావేరు : ఈ నెల 8న మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం పది గంటలకు జగనన్నకు చెపుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ కుప్పిలి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌తో పాటు జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి అర్జీలు పెట్టుకోవడానికి అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ సమస్యలు ఉన్నా వారైనా వచ్చి అర్జీ పెట్టుకోవచ్చునని అన్నారు.

స్పీకర్‌ను కలిసిన ఐసిడిఎస్ పీడీ

పుష్పగుచ్ఛం అందజేస్తున్న శాంతిశ్రీ

ఆమదాలవలస : పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను ఐసిడిఎస్ పీడీ బగాది శాంతిశ్రీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విధులను చక్కగా నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆమెకు స్పీకర్ సూచించారు. ఈమె గతంలో జిల్లాలో డిఆర్‌డిఎ పీడీగా పనిచేసిన అనుభవం ఉంది.

పందిరి రాట వేస్తున్న హారికాప్రసాద్

మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించనునట్లు హారిక కన్‌స్ట్రక్షన్స్ అధినేత హారిక ప్రసాద్, శోభారాణి దంపతులు అన్నారు. నగరంలోని ఇలిసిపురం రైతుబజార్ ఎదురుగా ఉన్న స్థలంలో వినాయక విగ్రహ ఏర్పాటుకు బుధవారం పందిరి రాట వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా మట్టి వినాయకుని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోనే అతిపెద్ద మట్టి విగ్రహం నెలకొల్పుతామని చెప్పారు. ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలకే వాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇలిసిపురం అప్పి, వాసు, విగ్నేష్ పాల్గొన్నారు.

గూగుల్ కన్నా గురువే మిన్న

ప్రజాశక్తి - పోలాకి

నేటి ఆధునిక సాంకేతిక యుగంలో కూడా గూగుల్ కన్నా గురువే మిన్న అని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గురుపూజోత్సవం రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ గురువు కన్నా గూగుల్ మిన్న అన్న వ్యాఖ్యలు ఉపాధ్యాయ లోకాన్ని చాలా బాధించాయని, వాటిని ఉప సంహరించుకోవాలని అన్నారు. గూగుల్ కేవలం ఒక అంశానికి సంబంధించి కంటెంట్ మాత్రమే అందించగలదని, గురువు విషయ పరిజ్ఞానంతోపాటు విలువలను కూడా నేర్పి మంచి విద్యార్థులను తయారు చేయగలరన్నారు.

సామాజిక భవనానికి స్థలం కేటాయింపు

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలోని రెడ్డిక సామాజిక భవన నిర్మాణానికి గార మండలం అంపోలు వద్ద సర్వే నంబరు 22-10లో రెండెకరాల స్థలానికి ప్రభుత్వం మంజూరు చేసినట్టు సంఘం నాయకులు, గార మండలం వమ్మరవెల్లి సర్పంచ్ మధురెడ్డి వెల్లడించారు. ఆయన స్వగృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఈ స్థలం కోసం అభ్యర్థిస్తున్నామని, ఎట్టకేలకు స్థలాన్ని మంజూరు చేసిన సిఎం జగన్, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, రెడ్డిక అభివృద్ధి మండలి చైర్మన్ దుక్క లోకేశ్వరరావు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి - పొందూరు

నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. పొందూరు మండలంలో ఇటీవల మంజూరైన కొత్త పింఛన్లను మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలోనూ వార్డుల వారీగా పింఛన్లు పొందేందుకు అర్హులైన వారిని గుర్తించాలని సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, ఎంపీడీవో సీపాన హరిహరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, వైస్ ఎంపీపీల ప్రతినిధులు వండాన వెంకట్రావు, కాకర్ల రాజారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్ కుమార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, తదితరు వైఎస్‌ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేస్తున్న స్పీకర్ సీతారాం

వైద్య శిబిరాలకు స్పందన

కవిటి : రోగులను పరీక్షిస్తున్న ఆప్తాలమిస్టు కిరణ్

ప్రజాశక్తి - కవిటి

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోంపేట ఆరోగ్యవరం ఆసుపత్రి సౌజన్యంతో కవిటి మండలం జగతి గ్రామంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. అదే విధంగా మరో పది మందికి కళ్లజోడు అవసరమని సూచించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిస్ట్ వివి కిరణ్, సర్పంచ్ పూడి ప్రసాదరావు, వైస్ ఎంపిపి పూడి నేతాజీ, డిక్కళ బాబురావు, గ్రామ పెద్దలు, ఆరోగ్యవరం సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలోని కంద్ర వీధిలో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జెమ్స్ ఆసుపత్రి సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వార్డ్ కౌన్సిలర్ నారాయణ బెహరా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కె. భానుసాయి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దాదాపు 150 మంది వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చిన్నారావు, ఫార్మసీ కాశీ, టెక్నీషియన్ భారతి, పిఆర్ఒ సంతోష్ పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలి

ప్రజాశక్తి - పలాస

వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి నాట్లు పూర్తిస్థాయిలో వేయలేదు, వేసిన వరి నాట్లు ఎండిపోతున్నాయి, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని కరువు మండలాలుగా గుర్తించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేశారు. కాశీబుగ్గలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబరు కావస్తున్నా ఇప్పటివరకు జిల్లాలో 75 శాతం మాత్రమే వరి నాట్లు వేశారని, వంశధార, నాగావళి, బహుద పరివాహక ప్రాంతంలో తప్ప మిగతా చోట్ల వరి నాట్లు వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. కొన్నిచోట్ల ఎదలు వేసిన సాగునీరు లేక నారు మడులు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్నిచోట్ల పంట భూములు బీట్లు వారుతున్నాయని, ఎండుతున్న నారు మడులు చూసి రైతులు కన్నీరు పెడుతున్నారన్నారు. మందస మండలం శంకు జోడు కళింగదాల, డబార్సింగ్ వంటి ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని పెంచి ఆయకట్టు రైతాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ అధికారులు ఆ దిశగా పనులు చేపట్టడం లేదన్నారు. పలాస డివిజన్ లో సగటు కంటే వర్షపాతం బాగా తక్కువగా నమోదవడంతో కరువు పరిస్థితులు కనబడుతున్నాయని, దీన్ని దష్టిలో పెట్టుకొని కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు కూలీ సంఘం నాయకులు బైరి కుర్మారావు, మామిడి భీమారావు, ఐఎఫ్‌టియు నాయకులు జుత్తు వీర, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాధవరావు

పాడి రైతు కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి - కంచిలి

మండలంలోని పెద్ద శ్రీరాంపురం గ్రామానికి చెందిన పాడి రైతు లండ శశిరమ్మ ఇటీవల మతి చెందగా, ఆమె కుటుంబానికి విశాఖ డెయిరీ ప్రతినిధులు చేయూత అందించారు. స్థానిక ఎంపీటీసీ మాదిన విమల చేతుల మీదుగా సంస్థ సూపర్‌వైజర్ ఈశ్వరరావు రూ.30 వేలను బుధవారం శశిరమ్మ కుమారుడు లింగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా మాదిన విమల మాట్లాడుతూ పాడి రైతులకు విశాఖ డెయిరీ ఆసరాగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సంస్థలో సభ్యులుగా చేరి ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు చలపతి, అప్పలరాజు, లోకనాథం, లజపతి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటల పరిశీలన

పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి - పోలాకి

కుసుమపోలవలస పంచాయతీలోని చల్లబంద గ్రామం నుంచి కుసుమపోలవలస మధ్య వంశధార కాలువ ద్వారా సకాలంలో నీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను రైతులతో కలిసి బుధవారం మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి పర్యవేక్షించారు. మరమ్మతులు లేకుండా ఉన్న వంశధార కాలువలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో రైతులు సకాలంలో వంశధార కాలువలు నీరు అందక ఇబ్బందులకుగురవుతున్నారని, వంశధార కెనల్ సిస్టం డెవలప్మెంట్ అయ్యాక గతంలో ఎప్పుడూ కూడా చల్లబంద, కుసుమపోలవలస గ్రామాలే కాకుండా చుట్టుపక్కల 23 గ్రామాలు కూడా ఇటువంటి ఇబ్బందుల ఎదుర్కోవడం జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కర రావు, పార్లమెంట్ రైట్స్ సెక్రటరీ లుకలాపు రాంబాబు, సర్పంచి తర్ర లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

శ్రావణికి సన్మానం

శ్రీకాకుళం అర్బన్ : కొన్నేళ్లుగా సేవలు అందిస్తున్న ఖ్యాతి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణినినగరంలోని ఓ ప్రయివేటు హోటల్‌లో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యాన ఘనంగా మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో అనేక రుగ్మతలకు తోడు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. అటువంటి సమయంలో వారికి నిలవాలన్న లక్ష్యంతో ఖ్యాతి ఫౌండేషన్ పనిచేస్తోందన్నారు. అన్నారు. కార్యక్రమంలో క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, సెక్రెటరీ టి.రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు గుత్తు చిన్నారావు, సీపాన రమేష్‌కుమార్, ఈశ్వరరావు, పొడుగు చరణ్ పాల్గొన్నారు.

నేడు బాణాంలో 'మహాశక్తి'

పొందూరు: మండలంలోని బాణాంలో గురువారం మహాశక్తి చైతన్యయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

నిత్యావసరాల కిట్లు పంపిణీ

పలాస : మండలంలోని రామకృష్ణపురం, వజ్రపుకొత్తూరు మండలం బెండి గేటు సమీపంలో ఉన్న ఇటుక బట్టీల వద్ద జనసేన ఆధ్వర్యంలో ఇటీవల జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులను పలాస నియోజకవర్గం నాయకులు డాక్టర్ వి.దుర్గారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన సైనికులు సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

శ్రీకాకుళం అర్బన్ : శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నగరంలోని డిసిసిబి కాలనీ సుందర సత్సంగం ఆధ్వర్యాన రక్తదాన శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మెడికవర్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ దానేటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ మేరకు 200 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వారికి దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పెరుంబుదూర్ సూరిబాబు పాల్గొన్నారు.

నగరంలోని బొందిలీపురంలోని జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, కొంద్రు పాపారావు, కొంద్రు తిరుమలరావు, కలగ గోపాల్, దుండు అప్పలరాజు, బ్రహ్మ సంతోష్, బి.ఎన్.రవి, కాల కోటేశ్వరరావు, బొట్ట గారయ్య, కడియం రామారావు పాల్గొన్నారు.

అభినందిస్తున్న విశాఖ స్కూల్ చైర్మన్ మధుసూదన్

నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో ఉన్న 'సాయి ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ' ఆధ్వర్యాన నిర్వహిస్తున్న విశాఖ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోపికలు, రాధాకృష్ణులు వేషధారణలతో నృత్యాలు చేశారు. ఈ వేడుకలో విశాఖ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్ పాల్గొని అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టెక్కలి: విద్యార్థి దశ నుంచే హిందూ సంప్రదాయ పద్ధతుల్ని విస్తరించే విధంగా కృషి చేయాలని ఒక్‌ల్యాండ్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపాల్ మల్ల మధులత పిలుపునిచ్చారు. కృష్ణాష్టమి సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాలల కృష్ణుల రూపంలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి : ఉట్టికొట్టేందుకు సిద్ధంగా ఉన్న ఒక్‌ల్యాండ్ స్కూల్ చిన్నారులు

విశ్వ భారతి స్కూల్‌లో...

నరసన్నపేట : స్థానిక విశ్వ భారతి పబ్లిక్ స్కూల్‌లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ పంచాయతీ సర్పంచ్ బుర్రల్లి శంకర్ మాట్లాడుతూ హెడ్ మాస్టర్ ఈగల వేణుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వైశ్యరాజు కేశవరాజు, వార్డ్ మెంబెర్ గణగళ్ళ వెంకట శ్రీనివాస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

నరసన్నపేట : వివిధ వేషధారణల్లో విశ్వభారతి స్కూల్ విద్యార్థులు